# 5. నగరంలో వాన

## 20 పంక్తుల సమాధాన ప్రశ్నలు

**1. నగర జీవితాన్ని గురించి వర్షానికి గల అవగాహనను వివరించండి.**

జ. వర్షానికి నగరవాసుల జీవితాన్ని గురించి మంచి అవగాహన ఉంది.

1) ఉద్యోగి తనకు వచ్చే కొద్దిపాటి జీతపు రూపాయిల్లో మిగుల్చుకొని, గొడుగు కొనలేడని, నగరంలో కురిసే వానకు తెలుసు.

2) గొడుగు కొనలేని నగర జీవి, వర్షం నుండి రక్షణకై గోనెసంచీని కప్పుకోవడం అతడికి మోటు అని కూడా వానకు అవగాహన ఉంది.

3) నగరంలో ఆఫీసులు సరిగ్గా సాయంత్రము ఐదు గంటలకు వదలుతారని వానకు అవగాహన ఉంది.

4) ఉదయం పూట వర్షం తెరిపి ఇచ్చిందని, తనకు ఉన్న ఒక్కసూటు వేసుకొని, అతడు ఆఫీసుకు వచ్చాడని వానకు తెలుసు.

5) ఉన్న సూటు తడిసిపోతే మర్నాడు వేసుకోడానికి అతడికి మరొక జత బట్టలు లేవని కూడా, వానకు అవగాహన ఉంది. అయినా ఆఫీసులు వదలే వేళకు ఆకాశం చిల్లిపడ్డట్టు వర్షం కురుస్తుంది.

6) బడి పిల్లవాడు పలక, పుస్తకాలు నెత్తిమీద పెట్టుకొని ఇంటికి పరుగుపెట్టుకొని వెడుతూ ఉంటే, అతడు కాలుజారి బురదలో పడినా, లేక కారు చక్రాలు ఆ పిల్లవాడిపై మురికిని చిమ్మినా, ఆ పిల్లవాడి తల్లి, ఆ పిల్లవాణ్ణి అరుస్తుందని వానకు అవగాహన ఉంది.

7) నాగేశ్వరరావు ప్రొద్దుటే లేచి తాను తీసుకొనిపోవలసిన వస్తువులు అన్నీ గుర్తు తెచ్చుకొని, కొత్తగా కొన్న గొడుగును కూడా తన వెంట బెట్టుకొని వెళ్ళాడని వానకు తెలుసు. అందుకే ఆ రోజు వర్షమే పడదు. అనవసర శ్రమ అయ్యిందనీ, గొడుగు మోసుకెళ్ళాననీ రాత్రి అతడు అనుకుంటూ ఉంటే, నగరంలో నాలుగువైపులా కుంభవృష్టి కురుస్తుంది.

8) నగరంలో కురిసే వాన కేవలం గడుసరి మాత్రమే కాదు. దానికి కూడా కాస్తో కూస్తో దయ, ధర్మం ఉన్నాయి. అందుకే ఆస్పత్రిలో పరుడు పోసుకొని, మూడు రోజులు వయస్సు గల పాపను గుండెలకు హత్తుకొని, ఆసుపత్రి నుండి ఇంటికి వెడుతున్న పచ్చిబాలెంతరాలిపై, వాన పూలజల్లు కురిపిస్తుంది. అంతేకాని భోరున వర్షం కురవదు.

9) ఆగస్టు 15వ తేదీన జెండా వందన సమయంలో పండుగాని, చిరుతిండి కాని పెడతారని, రెండు మూడు గంటలు బారులుతీరి నిలబడ్డ పసి బాలబాలికల మీద, వాన జాలిగా సన్నని తుప్పర కురిపిస్తుంది. అంతేకాని జలజలా వర్షం కురవదు.

ఈ విధంగా నగరంలో వానకు ఎప్పుడు కురవాలో, ఎప్పుడు కురవకూడదో, ఎప్పుడు జల్లగా పడాలో, ఎప్పుడు ఎవరిపై తుంపరగా పడాలో తెలుసును. వరానికి నగర జీవితాన్ని గురించి మంచి అవగాహన ఉంది.

## సందర్భ సహిత వాఖ్యలు

**1. దానికీ కాస్తో కూస్తో దయాధర్మం ఉన్నాయి.**

**కవి పరిచయం :** ఈ వాక్యం కుందుర్తి ఆంజనేయులు రచించిన "కుందుర్తి కృతులు" అనే కవితా సంకలనం నుండి గ్రహింపబడిన "నగరంలో వాన" అనే వచన గేయం నుండి గ్రహింపబడింది.

**సందర్భం :** నగరంలో కురిసే వాన కేవలం గడుసరి మాత్రమే కాదు. ఆ వానకు కూడా కొద్దో గొప్పో దయ, ధర్మం ఉన్నాయి. ఒక పచ్చిబాలెంతరాలు ఆస్పత్రిలో పురుడు పోసుకొని, మూడు రోజుల వయస్సు గల తన పసిపాపను, ముద్దుగా తన గుండెలకు అద్దుకొని ఇంటికి తిరిగి వస్తోందట. అటువంటి బాలెంతరాలి మీద వర్షం పడినా ఏదో పూలజల్లులా మాత్రమే కొద్దిగా పడుతుందట. అంతే కాని భోరున కురవదట. అందువల్ల నగరంలో వానకు కొంచెం దయ, ధర్మం కూడా ఉన్నాయని కవి చమత్కారంగా చెప్పిన సందర్భం లోనిది.

**అర్థం :** ఆ నగరంలో వానకు కొద్దిగానైనా దయ, ధర్మం ఉన్నాయి.

**వ్యాఖ్య :** నగరంలో వాన, కేవలం గడుసరి మాత్రమే కాదనీ, దానికి కూడా అంతో ఇంతో దయ, ధర్మం ఉన్నాయనీ కవి చెప్పాడు.

## సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

**1. రాత్రి వచ్చిన చుట్టంలా వచ్చే వర్షాన్ని గురించి రాయండి.**

జ. నగరాలలో కురిసే ఉదయపు జల్లు, రాత్రి వచ్చిన చుట్టంలా తీరిగ్గా తిష్ఠ వేస్తుంది. పల్లెసీమల్లో ఎక్కువగా వర్షం కురుస్తుంది. అందువల్ల సస్యములు సమృద్ధిగా పండుతాయి. అవసరం లేనప్పుడు అడిగితే తేలికగా దొరికినట్లు, వరాలు అవసరం లేని నగరాల్లో కూడా వరాలు పుష్కలంగా కురుస్తాయి.

వర్షం వస్తూ ఉంటే నగర ప్రజలు విసుక్కుంటూ ఉంటారు. నగర ప్రజల వీపులు చిల్లలు పొడిచే జల్లులతో నగరంలో వాన, సగం వచ్చి, సగం రాక, నగర ప్రజలను వెక్కిరిస్తుంది.

పట్నవాసులైన ప్రజలు, వర్షానికి స్వాగతం చెప్పరు. అటువంటి, నగరాలలో కురిసిన ఉదయ కాల వర్షం, రాత్రి వచ్చిన చుట్టములా తీరిగ్గా తిష్ఠ వేస్తుంది. ఒక పట్టాన వెలిసిపోదు.

## ఏకవాక్య సమాధాన ప్రశ్నలు

**1. వచన కవితా వికాసానికి కృషి చేసిందెవరు ?**

జ. వచన కవితా వికాసానికి కుందుర్తి ఆంజనేయులు కృషి చేశారు.

**2. తెలంగాణ కావ్యం రాసిందెవరు ?**

జ. తెలంగాణ కావ్యాన్ని కుందుర్తి ఆంజనేయులు వ్రాశారు.

**3. 'ఫ్రీవర్స్ ఫ్రంట్"ను స్థాపించిందెవరు?**

జ. ఫ్రీవర్స్ ఫ్రంట్‌ను కుందుర్తి ఆంజనేయులుగారు స్థాపించారు.

**4. కుందుర్తి పేరున కవులకు ఇచ్చే పురస్కారం ఏమిటి ?**

జ. కుందుర్తి పేరున కవులకు, హైదరాబాదు ఎ.జి. ఆఫీసు రంజని సాహితీ సంస్థ, "రంజని – కుందుర్తి" పురస్కారాన్ని ఇస్తుంది.

**5. గొడుగు కొనలేని వారు వర్షం నుండి రక్షించుకోవడానికి ఏ వస్తువును కప్పుకోవడం మోటు అని భావిస్తాడు?**

జ. గొడుగు కొనలేని నగర జీవులు, 'గోనెసంచి' కప్పుకోవడం మోటు అని భావిస్తారు.

**6. బడి వదిలే సమయంలో వర్షం ఏమైపోతుంది ?**

జ. బడి వదిలే సమయానికి వర్షం ఏమీ తెలియనట్లు వెలిసిపోతుంది.

**7. జెండా వందనానికి వెళ్ళి వచ్చే పిల్లల్ని వాన ఎలా పలకరిస్తుంది ?**

జ. జెండా వందనానికి వెళ్ళి వచ్చే పిల్లల్ని వర్షం సన్నని తుప్పరతో పలకరిస్తుంది.

✲✲✲

www.sakshieducation.com